
BHARATH SAMACHAR DIGITAL

13, ఆగస్టు 2024, మంగళవారం భారత్ సమాచార్

భవిష్యత్ లో మరిన్ని కరోనా వేవ్స్---



భారత్ సమాచార్, అంతర్జాతీయం ;

21వ శతాబ్దపు మానవాళి నాగరికతపై కరోనా కరాళ నృత్యం ఎలా సాగించిందో అందరికి తెలుసు. ప్రస్తుత మానవాళి నాగరికతను కరోనా ముందు, కరోనా తర్వాత అనేంతగా ప్రభావితం చేసింది. కరోనా చేదు జ్ఞాపకాలు ఇంకా కళ్ల ముందు కదలాడుతూనే ఉన్నాయి. ఈ తరుణంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) మన సంచలన వార్త విడుదల చేసింది. ప్రస్తుతం 84 దేశాల్లో కరోనా పాజిటివిటీ రేటు పెరుగుతోందన్న డబ్ల్యూహెచ్ఓ అధికారి తాజాగా ప్రకటించారు. ఐరోపాలో ఈ రేటు 20 శాతానికిపైనే ఉందని హెచ్చరిచ్చే ప్రయత్నం చేశారు. కరోనా ప్రమాదం ఎక్కువగా ఉందని భావించిన వారు మరో టీకా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మరిన్ని ప్రమాదకర వేరియంట్లు ఉనికిలోకి వచ్చే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది.

"కొవిడ్ ఇప్పటికీ మన మధ్యలోనే ఉంది. పలు దేశాల్లో వ్యాప్తిలో ఉంది. 84 దేశాల్లో కరోనా టెస్టుల్లో పాజిటివ్ ఫలితాల శాతం పెరుగుతున్నట్టు మా సర్వేలో తేలింది. ప్రపంచ వ్యాప్తంగా సగటు పాజిటివిటీ 10 శాతంగా ఉన్నప్పటికీ ఐరోపాలో ఇది 20 శాతానికి పైనే ఉంది. గత కొన్ని వారాలుగా పలు దేశాల్లో కొవిడ్ కేసులు పెరిగాయి, ఒలింపిక్స్‌లో కనీసం 40 శాతం మంది క్రీడాకారులు కరోనా టెస్టుల్లో పాజిటివ్‌గా తేలారు" అని డబ్ల్యూహెచ్ఓ అంటువ్యాధుల నిపుణురాలు డా. వాన్ ఖెర్ఖోవ్ పేర్కొన్నారు. కరోనా బారిన పడే అవకాశాలు తగ్గేలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. కొవిడ్ టీకా అవసరం ఇప్పటికీ ఉందని ఆమె స్పష్టం చేశారు.

మరికొన్ని వార్తా విశేషాలు...

> కారు కన్నా ఖరీదైన పేడ పురుగు

© 2024 Bharath Samachar